వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త



గురువారం 24 అక్టోబర్ 2024

ప్రజల సహకారంతో పాఠశాలకు గ్రిల్ ఏర్పాటు

రాయచోటి, అక్టోబరు 23, ప్రభాతవార్త:

రాయచోటి మండలం శిబ్యాల గ్రామ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, సిద్దారెడ్డిగారిపల్లెకు ప్రజల సహకారంతో పాఠశాల ముందు భాగంలో గోడ మరియు ఇనుప గ్రిల్ ఏర్పాటు చేయడం జరిగిందని పాఠశాల ఉపాధ్యాయులు సి.మహమ్మద్ అలీ తెలిపారు గ్రిల్ ఏర్పాటుకు తనకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యా కమిటీ ఛైర్మన్ ఈశ్వరమ్మ, వైస్ ఛైర్మన్ రమేష్, మెంబర్ చెన్నకేశవలకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం అందిస్తామన్నారు. పాఠశాలకు త్వరలో స్మార్ట్ టెలివిజన్ కూడా అందిస్తామన్నారు. విద్యార్థులందరినీ పాఠశాలకు కచ్చితంగా పంపాలని కోరారు. పాఠశాల అభివృద్ధిలో ఊరి ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.

ఇసుక రీచ్ అకస్మిక తనిఖీ

రాజంపేట,అక్టోబర్ 23,ప్రభాతవార్త :

రాజంపేట నియోజకవర్గంలోని నందలూరు మండలం, టంగుటూరు ఇసక రీచ్‌ను బుధవారం జెసి ఆదర్శ రాజేంద్రన్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఇసుక రీచ్‌కు సంబంధించిన రిజిష్టర్లను, పరిశీలించారు. రీచ్ నుంచి ఎంత ఇసుకను తరలిస్తున్నారని ఎవరెవరు తీసుకెళుతున్నారని వంటి పలు ప్రశ్నలను రీచ్ నిర్వహించే అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక పాలసీ అన్నమయ్య జిల్లాలో పక్కాగా అమలు అవ్వాలని ఎలాంటి అవకతవకలకు చోటివ్వకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

జగన్ పరామర్శకు వెళితేనే

బాధిత కుటుంబాలకు న్యాయం

:మహిళలకు, ఆడబిడ్డలకు టీడీపీ ప్రభుత్వంలో రక్షణ కరువు

: సంఘటన జరిగిన వెంటనే భరోసా ఇవ్వడంలో నిర్లక్ష్యం

: దస్తగిరమ్మ కుటుంబానికి రూ.10లక్షలు ఆర్థికసహాయం

మృతురాలి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ముఖ్యమంత్రి జగన్

బద్వేలు, అక్టోబర్ 23 ప్రభాతవార్త:

రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలకు ప్రభుత్వం బాధ్యత వహించడంలో నిర్లక్ష్యం వహించడం వలన సంఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం దస్తగిరమ్మ కుటుంబాన్ని పరామర్శించేందుకు బద్వేలుకు వచ్చిన అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలలోనే రాష్ట్రంలో మహిళలపై 77 సంఘటనలు చోటు చేసుకున్నాయని ఇంతటి అసమర్థత పాలన మరొకటి ఉండదని, ప్రజలకు బుద్ధిచెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. బద్వేలులో మైనర్ బాలిక దస్తగిరమ్మపై శనివారం విఘ్నేష్ అనే యువకుడు దారుణంగా పెట్రోలు పోసి హత్య నిప్పంటిస్తే చావు బ్రతుకులలో ఉన్న దస్తగిరమ్మకు వైద్యం అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. మెరుగైన వైద్యం అందకనే అనేకమంది మహిళలు సంఘటన జరిగిన వెంటనే చనిపోతున్నారని ప్రభుత్వం ఇంత బాధ్యత రహితంగా వ్యవహరిస్తుందని తెలిపేందుకు దస్తగిరమ్మ మరణమే ఉదాహరణ అన్నారు. శనివారం దస్తగిరమ్మపై సంఘటన చోటు చేసుకుంటే ఇంతవరకు ఆ కుటుంబానికి ఎలాంటి ఆర్థిక సహాయం కానీ,భరోసా కానీ ఇవ్వలేదని, కేవలం జగన్‌మోహన్‌రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు వస్తున్నారని తెలిసి రాత్రికి రాత్రే పరిహారం ప్రకటించి ఉదయానికల్లా అధికారుల చేత, నాయకుల చేత అందించారన్నారు. రాష్ట్రంలో మహిళలపైఎక్కడ సంఘటనలు జరిగితే అక్కడికి ఆ కుటుంబాలను పరామర్శించేందుకు జగన్ వస్తున్నారంటే అప్పుడు ప్రభుత్వం స్పందించి న్యాయం చేస్తుందంటే ఇది ఎంతవరకు సమంజసమని జగన్ వస్తేనే ఆ కుటుంబాలకు పరిహారం ఇస్తారా అని ప్రశ్నించారు. దస్తగిరమ్మ10వ తరగతిలో పట్టణంలోని ప్రథమ స్థానంలో నిలిచి మంచి విద్యాబోధనలు చేస్తున్న తరుణంలో ఒక కిరాతకుని చేతిలో హత్య కావించబడడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో ఇంత అధ్వాన్నమైన పాలన సాగుతుందని మహిళలపట్ల చిత్త శుద్ధితో ప్రభుత్వం పనిచేయడం లేదని మండిపడ్డారు. ఇంత సంఘటన చోటు చేసుకుంటే ప్రభుత్వం నిద్రమత్తులో ఉందా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మేలుకోకపోతే ప్రజలు తిరగబడతారని అన్నారు. అనంతరం దస్తగిరమ్మ కుటుంబ సభ్యులను ఓదార్చి బాలికకు నివాళులర్పించారు. వారితో మాట్లాడి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అలాగే మా పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని ఏ ఒక్కరూ ధైర్యం కోల్పోకుండా ఉండాలని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం జగన్ మోహన్ రెడ్డి బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా రాష్ట్రంలో ఆరుమంది బాధిత మహిళా కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షలు ప్రకటించారు. ఈయన వెంట ఎంపీ అవినాష్‌రెడ్డి, కడప జిల్లా పార్టీ అధ్యక్షులు రవీంద్రారెడ్డి, ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ప్రొద్దుటూరు ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి

రూ.10లక్షల ఆర్థిక సహాయం

బద్వేలు, అక్టోబర్ 23 ప్రభాతవార్త:

పట్టణంలోని రామాంజనేయనగర్‌కు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి దస్తగిరమ్మ మరణం పట్ల స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం రూ. 10లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేయడంతో బుదవారం జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ అధితిసింగ్ బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫోన్‌లో బాధిత కుటుంబంతో మాట్లాడుతూ ప్రభుత్వం అండగా ఉంటుందని ఏ ఒక్కరూ అధైరా న్యానికి గురికావద్దని తెలిపారు. జరిగిన సంఘటన బాధాకరమని నిందితుడికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి తొందరగా శిక్షపడేలా చూస్తానని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. అలాగే కుటుంబంలో ఉన్న బాబుకు ఉచిత విద్య అందిస్తామని తెలిపారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కుటుంబంలో ఎవరైనా చదివి ఉంటే వారికి ఉపాధి కలిగేలా చూస్తామని పేర్కొన్నారు. అధికారులు,ఎమ్మెల్యేలు, మంత్రులు అందరూ అండగా ఉంటారని కుటుంబానికి భరోసా ఇచ్చారు. వీరి వెంట టీడీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డి, ఆర్డీవో చంద్రమోహన్, నియోజకవర్గ సమన్వయకర్త రితేష్‌రెడ్డి, బీజేపీ నాయకులు రోశన్న, వెంగళరెడ్డి, కొంకుల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

బాధితులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి

విధుల్లో నిర్లక్ష్యం చట్టాలపట్ల అశ్రద్ధ చూపితే

చర్యలు తప్పవు

రాజంపేట,అక్టోబర్ 23,ప్రభాతవార్త :

రెవెన్యూ అధికారులు విధుల్లో నిర్లక్ష్యం, చట్టాల పట్ల అశ్రద్ధ చూపితే చర్యలు తప్పవని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి హెచ్చరించారు. బుధవారం రాజంపేట పట్టణంలోని కళాంజలి కళ్యాణ మండపంలో సబ్ కలెక్టర్ వైఖోం నైధియా దేవి ఆధ్వర్యంలో రాజంపేట డివిజన్ తాహశీల్దార్లు డీటీలు సీనియర్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, విఆర్ఓ, విఆర్ఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి పనితీరును మెరుగుపరుచుకోవాలన్నారు. సేవల్లో వేగం, నాణ్యత పారదర్శకత ముఖ్యం అన్నారు. అదేవిధంగా చిత్తశుద్ధితో రెవెన్యూ చట్టాలను బాధ్యాతాయుతంగా అమలు చేయాలన్నారు. భూ సమస్యల పరిష్కారాల విషయంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి కార్యాలయం సీసీఎల్ఏ, పిజీఆర్‌యస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. డివిజన్‌లోని ఫ్రీ హోల్డ్ రిజిస్ట్రేషన్, పరిశీలన, హైకోర్టు, ఆర్‌టిఐ,జాతీయ మానవహక్కులు లోకాయుక్త కమీషన్ కేసులు, అవినీతి కార్యక్రమాల్లో భూ సేరకణ, అలియనేషన్ ప్రతిపాధనలు, నాలా కేసులు, డివిజన్ స్థాయి విజలెన్స్, మానిటరింగ్ కమిటీ తీర్మాణాలు వాటి అమలు, ఓటురు జాబితా సవరణ వంటి తదితర అంశాల పట్ల జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశ నిర్ధేశ్యం చేశారు. సమస్యల పట్ల రెవెన్యూ అధికారులు పనితీరులో ప్రమాణాలు పెంచుకొని ప్రజలతో మమేకమై కలసి మెలసి చట్టప్రకారం మేరకు పని చేయాలని సూచించారు. వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకొని అధికారులు ముందుకు వెళ్లగలిగినప్పుడే వారికి ఆ శాఖకు మంచి పేరు వస్తుందన్నారు. అధికారులు ఆ దిశగానే పనులు చేయాలని సూచించారు. పిజిఆర్‌యస్ ద్వారా అందిన ధరఖాస్తులను మొత్తం పరిష్కరించి పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్ఏ ధరఖాస్తులను రీ ఓపెన్ అయిన ధరఖాస్తులకు సంబంధించి అధికారులను అడిగి తెలుసుకొని వారికి తగు సూచనలు జారీ చేశారు. పీజీఆర్‌యస్ అన్నది ముఖ్యమంత్రికి అత్యంత ముఖ్యమైనదని తెలిపారు. ప్రతి వారం ఈ ధరఖాస్తుల పరిష్కారం పై ముఖ్యమంత్రి కార్యాలయంలో సమీక్ష జరుగుతుందన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ సమస్యలకు పక్కాగా పరిష్కరించడమే అధికారుల బాధ్యత అని తెలిపారు. సీయంఓ కార్యాలయం నుంచి ఏమైనా ధరఖాస్తులు వస్తే వాటికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వేగంగా స్పందించి క్షేత్ర స్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి సమస్యను పరిష్కరించాలన్నారు. మీ పరిధిలోని ధరఖాస్తులను 3రోజుల్లో పరిష్కరించాలని తెలిపారు. నోటీసు ఇవ్వాల్సి వస్తే 15రోజులు, పైస్థాయిలో జెసి, కలెక్టర్‌లకు వెళ్లాల్సి వస్తే నెల రోజుల లోపల సమస్యను పరిష్కరించేందుకు తాహశీల్దార్లు కృషి చేయాలని తెలిపారు. సమస్యలు పరిష్కారంలో జాప్యం చేయడం భూముల విషయంలో నిబంధనలను దృష్టిలో పెట్టుకొని క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. రాజంపేట డవిజన్‌లో ఫ్రీ హోల్డ్, రిజిస్ట్రేషన్ భూముల పరిశీలనలను సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో బాగా నిర్వహించాలని సబ్ కలెక్టర్‌ను తాహశీల్దారులను ప్రత్యేకంగా కలెక్టర్ అభినందించారు. అదేవిధంగా ముటేషన్, కరక్షన్,మాసేవ అంశాలలో కూడా ప్రగతి బాగుందని ప్రశంసించారు. డివిజన్‌ను ఇంకా ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. కోర్టు కేసులు, లోకాయుక్త, మానవ హక్కుల కమీషన్ కేసులపై ఎప్పటి కప్పుడు చర్యలు తీసుకొని నిర్ణీత వ్యవధిలో కౌంటర్ పైల్ చేయాలన్నారు. కేసుల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి రెవెన్యూ కు సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కరించాలన్నారు. రాజంపేట మున్సిపాలిటీలో మురిగి నీటి శుద్ధి కార్యక్రమ నిమిత్తం భూసేకరణ అంశం లో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్ధేశ్యం చేశారు. ప్రతి నెలా సివిల్ రైట్స్ డే తప్పని సరిగా నిర్వహించాలని తెలిపారు. ఏఏ విభాగాలకు సంబంధించిన అయా అధికారులు వారి వారి పనుల పట్ల శ్రద్ధ చూపాలన్నారు. బదిలీలైన విఆర్ఓలను వెంటనే తాహశీల్దార్లు రిలీవ్ చేయాలని బదిలీ అయిన ప్రదేశంలో విఆర్ఓలు విధుల్లో చేరాలని చేరనివారిపై చర్యలు తీసుకకుంటామని కూడా కలెక్టర్ హెచ్చరించారు. వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం సర్కులర్ కూడా జారీ చేసిందని వీటిని విచారణ చేసి సియస్‌డిటి, డియస్ఓలతో జాబితాను రూపొందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ వైఖోం నైదియా దేవి, సర్వేశాఖ జిల్లా అధికారి భరత్‌కుమార్, డియస్ఓ, తాహశీల్దారు, డిటీలు, సీనియర్ అసిస్టెంట్లు, మండల సర్వేయర్లు, విఆర్ఓలు, విఆర్ఏలు, కలక్టరేట్ వివిధ విభాగాల సూపర్‌డెంట్లు పాల్గొన్నారు.

గంజాయిని పెంచి పోషిస్తున్న వైసీపీ ప్రభుత్వం

:యువతను పెడదోవ పెట్టించిన వైసీపీ :టీడీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి

బద్వేలు, అక్టోబర్ 23 ప్రభాతవార్త:

మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షులు

ఈ రోజు రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణ చర్యలు చేపడుతోందని టీడీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి అన్నారు. బుధవారం దస్తగిరమ్మ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్‌ను నియంత్రించడంలో విఫలమైందని గత ఐదేళ్ల పాలనలో మహిళలపై ఎన్ని సంఘటనలు జరిగాయో గత ప్రభుత్వం ఏ మాత్రం స్పందించిందని ఆయన ప్రశ్నించారు. ఈ రోజు యువత పెడదోవ పట్టి జరుగుతున్న సంఘటనలకు గంజాయి ప్రధాన కారణమని దీనిపై ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టి గంజాయి లేకుండా కృషిచేస్తుందన్నారు. అనుకోని పరిణామాల దృష్ట్యా కొన్ని సంఘటనలు రాష్ట్రంలో జరిగితే వాటిని జగన్ మోహన్‌రెడ్డి భూతద్దంలో పెట్టిచూపడమే కాకుండా బాధితులను పరామర్శించేందుకు పరుగులు పెడుతున్నారని వారి ప్రభుత్వంలో జరిగిన ఘటనలపై ఎందుకు పరామర్శలు చేపట్టలేదని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడుతోందని, సంఘటన జరిగిన వెంటనే దృష్టిపెట్టామని దస్తగిరమ్మ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని వారి కుటుంబానికి అవసరమైన వారికి ఆర్థిక సహాయంతో పాటు వారింట్లోని పిల్లలకు ఉచిత విద్య అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. యువనేత రితేష్‌రెడ్డి మాట్లాడుతూ దస్తగిరమ్మ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని నిందితునికి శిక్ష పడేలా ఇప్పటికే ముఖ్యమంత్రి హామి ఇచ్చారని తెలిపారు. కుటుంబానికి భరోసా ఇస్తామని, రాజకీయాలకు అతీతంగా కుటుంబానికి తోడ్పాటు అందిస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టిపెట్టారని నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని పేర్కొన్నారు. వీరి వెంట బీజేపీ నాయకులు రోశన్న, వెంగళ రెడ్డి, కొంకుల రాంబాబులు ఉన్నారు.

రైలు కిందపడి ఇద్దరు యువకులు మృతి

పీలేరు, అక్టోబరు 23 ప్రభాతవార్తః

కిరణ్‌కుమార్, యాసిన్ పాతచిత్రాలు

రైలు కిందపడి యువకులు మతిచెందిన సంఘటన బుధవారం పట్టణంలో వెలుగుచూసింది. పట్టణంలో గంజాయి మత్తులో ఇద్దరు యువకులు రైలు కిందపడి మృతి చెందారని రైల్వే పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు... పట్టణంలోని ఎస్‌కేడీ నగర్‌కు చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి కుమారుడు కిరణ్‌కుమార్ (19)ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. కిరణ్ కుమార్ గత కొంతకాలంగా ఇంటి వద్దనే ఉంటున్నాడు. పద్మావతినగర్‌కు చెందిన ఫరాఫత్ అలీ కుమారుడు యాసిన్ (18) ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. వీరిద్దరు చిత్తూరు మార్గంలోని రైల్వేట్రాక్ వద్దకు వెళ్లి కూర్చున్నారు. అదే సమయంలో నాగర్ కోయిల్ నుంచి ముంబాయి వైపు వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు వీరిద్దరిని ఢీకొట్టింది. యాసిన్ అక్కడికక్కడే మతిచెందగా కిరణ్‌కుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన లోకోపైలట్ రైలు ఆపి రైల్వే పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో రైల్వే సిబ్బంది, స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. యాసిన్ ఘటనాస్థలంలోనే మతిచెందగా కిరణ్ కుమార్ తీవ్రంగా గాయపడ్డారు. బాధితుడిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం తిరుపతికి రెఫర్‌చేశారు. మార్గ మధ్యంలో మతిచెందిన కిరణ్‌కుమార్‌ను తిరిగి ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ మహబూబ్‌బాషా కేసు నమోదుచేసినట్లు తెలిపారు. మతుల వద్ద గంజాయి ప్యాకెట్లు లభించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

చిదిమేస్తున్న గంజాయి... పట్టణంలో గంజాయి మత్తులో యువత విద్యార్తులు తూలుతున్నారు. ఈవిషయమై యువత, విద్యార్తుల తల్లిదండ్రులు పలుమార్లు పోలీసుల దష్టికి తీసుకెళ్లారు. గతంలో పోలీసులు వందలాదిమంది విద్యార్థులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. అయినా విద్యార్థుల ప్రవర్తనలో ఏమాత్రం మార్పు కనపడలేదు. మత్తులో తూలుతూ ఇలా రోడ్లపై జులాయిలుగా తిరుగుతూ ఘర్షణలు సష్టించుకోవడం చేస్తున్నారు. పోలీసులు వీటిపై దష్టిసారించాలని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సు,కారు డీ - ముగ్గురు మృతి

రైల్వేకోడూరు,అక్టోబర్ 23,ప్రభాతవార్త:

రైల్వేకోడూరు మండలంలోని తిరుపతి కడప రహదారి లోని రాజా నగర్ సమీపంలో తిరుపతి నుండి ఆర్టిసీ ఎలక్ట్రికల్ఏసీ బస్సు కర్నూల్ నుండి ఇన్నోవా వాహనం ఢీకొన్న సందర్భంలో ఇన్నోవా కారులోని వారు పలువురు తీవ్ర గాయాలతో ముగ్గురు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు వివరాల మేరకు తిరుపతి నుండి కపడకు ఎలక్ట్రికల్ ఆర్టీసీ బస్సు కడపకు వెళుతుండగా కర్నూలు నుండి తిరుపతికి మలిపెల్లికి వస్తున్న పెండ్లి వారు రైల్వేకోడూరు మండలం రాజానగర్ వద్దకు రాగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలియజేశారు.ఢీకొన్న ఈ సంఘటన కారులో ఉన్న దాదాపు రావూరి ప్రేమ్ అనే యువకుడు మృతి చెందాడు.ఇన్నోవా కారులో ఉన్న రాజేశ్వరి ఉపేంద్ర,మహేష్,సుచిత్ర,సబిత ప్రభాకర్ అమర్ లు తీవ్రంగా గాయపడ్డారు.అయితే రాయబడిన వారిని రైల్వేకోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించిన అనంతరం తిరుపతికి మెరుగైన వైద్యం కోసం తరలించినట్లు పోలీసులు తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

డ్రైవరు నిర్లక్ష్యం.. లోయలో పడ్డ ఆర్టీసీ బస్సు

- తప్పిన పెను ప్రమాదం.. పలువురికి గాయాలు
- స్కూల్ విద్యార్థులకు, వృద్ధులకు గాయాలు
- పరిశీలించిన డీఎస్పీ, అర్బన్ సీఐ
- గాయాలపాలైన వారిని పరామర్శించిన ఎమ్మెల్సీ

పులివెందుల, అక్టోబరు 23, ప్రభాతవార్త ః

పులివెందుల-కదిరి ప్రధాన రహదారిలో డ్రైవరు నిర్లక్ష్యం వల్ల ఆర్టీసీ బస్సు అదుపుతప్పి లోయలో పడిన సంఘటనలో 20మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. కదిరి నుండి పులివెందులకు వస్తున్న ఆర్టీసీ పల్లెవెలుగు బాడుగ బస్సు పులివెందుల సమీపంలోని డంప్‌యార్డు వద్ద ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న 30 అడుగుల లోయలో పడింది. అందులో ప్రయాణిస్తున్న కండక్టరుతో సహాయ విద్యార్థులు, వృద్ధులకు దాదాపు 20మందికి తీవ్రగాయాలయ్యాయి. గాయాలైన వారిని పట్టణంలోని మెడికల్ కళాశాలలో ఉన్న ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. బస్సులో ప్రయాణిస్తున్న కండక్టరుకు కుడికంటిపైన కుట్టుపడ్డాయి. అలాగే జి.రామసుబ్బారెడ్డి అనే వృద్ధుడికి ప్రక్కటెముకలు విరిగాయి. అతనికి ముందు నుండే శ్వాసకోశ ఇబ్బంది ఉండడంతో మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. నబీరున్నీ అనే మహిళకు ఎడమ చెయ్యి విరిగింది. సుగుణ, పార్వతి, రత్నమ్మ, దాదాపీర్, ప్రసన్న, గంగార్జున, వెంకట శివమ్మ, సంజన, గంగార్జున, వెంకట శివమ్మ, సంజన, వర్షిత, షారుఖాన్, నీరదామని, దీపిక, నరసింహులు, భూషణం, తదితర ప్రయాణికులకు గాయాలయ్యాయి. అతివేగంతో వచ్చి డంప్‌యార్డు వద్దకు వచ్చే సమయంలో న్యూట్రల్ చేయడం వల్లనే అదుపుతప్పి బస్సు లోయలో పడినట్లు స్థానికులు చెప్పినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న డీఎస్పీ మురళినాయక్, అర్బన్ సీఐ జీవన్ గంగనాథ్‌బాబులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదం జరగడానికి గల కారణాలను ఆరాతీశారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి అక్కడి నుండి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లి ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అలాగే సంఘటన జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి డాక్టర్ వల్లెపు వరప్రసాద్ ఆసుపత్రికి వెళ్లి బాధితులతో మాట్లాడి పరామర్శించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థిని చితకబాదిన ఎక్స్‌లెంట్ నాగార్జున స్కూల్ కరస్పాండెంట్

- దేహశుద్ధి చేసిన తల్లిదండ్రులు

పులివెందుల, అక్టోబరు 23, ప్రభాతవార్త ః

ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్ తన పాఠశాలలో చదివే ఒక విద్యార్థిని పైశాచికంగా చితకబాదిన సంఘటన పులివెందులలో చోటు చేసుకుంది. పట్టణంలోని పార్నపల్లె రోడ్డు శరణ్య ఆసుపత్రి వెనుక అనధికారికంగా నిర్వహిస్తున్న ఎక్స్‌లెంట్ నాగార్జున ప్రైవేటు విద్యా సంస్థ కరస్పాండెంట్ కుమార్ అదే పాఠశాలలో చదువుతున్న ఏడో తరగతి విద్యార్థి రహీంను పైశాచికంగా చితకబాదడంతో విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల వద్దకు వచ్చి ఇలా కొడితే ఎలా అని ప్రశ్నించగా తల్లిదండ్రులకు పొంతన లేని సమాధానాలు ఇవ్వడంతో పాటు సరైన రెస్పాన్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థి తల్లిదండ్రులు కరస్పాండెంట్ కుమార్‌పై దాడి చేశారు. పాఠశాలలోని సహ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను అడ్డుకుని సర్దిచెప్పి పంపించారు. ఈ సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కడప-బెంగళూరు నూతన బ్రాడ్‌గేజ్ రైల్వే నిర్మాణానికి మంగళం పలికినట్లేనా?

- ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి

వేంపల్లె, అక్టోబరు 23, ప్రభాతవార్త :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి చూస్తోంటే కడప-రాయచోటి-మదనపల్లె-బెంగళూరు నూతన బ్రాడ్‌గేజ్ రైలుమార్గం నిర్మాణానికి మంగళం పలికినట్లు కనిపిస్తోందని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి వేంపల్లెలో విలేకర్లతో మాట్లాడారు. రాయలసీమ సమగ్రాభివృద్ధి కోసం 2008-09 రైల్వే బడ్జెట్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరీ సగం ఖర్చు భరించే షరతుతో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 255.40 కిలోమీటర్లతో ఈ ప్రాజెక్టును మంజూరు చేసిందన్నారు. అప్పట్లో అంచనా వ్యయం రూ.3038కోట్లు అన్నారు. 2010 సెప్టెంబరులో నాటి రైల్వేమంత్రి మునియప్ప శంకుస్థాపన చేశారన్నారు. కడప నుండి పెండ్లిమర్రి వరకు 21.80కిలోమీటర్లు పూర్తయిందన్నారు. ఇందుకు రూ.351కోట్లు ఖర్చు కాగా రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.132.39కోట్లు విడుదలైందన్నారు. ఇంతలో రాష్ట్రంలో ప్రభుత్వం మారడం వైకాపా అదికారంలోకి వచ్చిందని, జగన్ సీఎం అయ్యాడన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులు విడుదల చేయలేదన్నారు. ఈ మార్గం వద్దని, దీనికి బదులు ముద్దనూరు-పులివెందుల-ముదిగుబ్బ లైన్ మంజూరు చేయాలని వైకాపా ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందన్నారు. ఈలోపల రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, 4 నెలలు పూర్తయినా పనులు పున:ప్రారంభం కాలేదన్నారు. మంగళవారం ముఖ్యమంత్రి రైల్వే ప్రాజెక్టులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారని, మిగతా అన్ని ప్రాజెక్టులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు కానీ కడప-బెంగళూరు లైనుకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వలేదన్నారు. రైల్వే అలైన్‌మెంటులో మార్పులు జరిగాయని, దీనిపై మరింత చర్చించి నిర్ణయం తీసుకోవాలని చెప్పి పక్కన పెట్టారన్నారు. దీన్ని బట్టి చూస్తే ఈ ప్రాజెక్టుకు మంగళం పాడినట్లు కనిపిస్తోందన్నారు. ఇలా చేయడం రాలయసీమకు ద్రోహం చేయడమే అన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డి.. వేంపల్లెలో పర్యటించండి

వేంపల్లె, అక్టోబరు 23, ప్రభాతవార్త :

పులివెందుల ఎమ్మెల్యే, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండు రోజుల పులివెందుల పర్యటనలో భాగంగా మీ సొంత నియోజకవర్గంలోని వేంపల్లెలో కూడా పర్యటించాలని టీడీపీ వేంపల్లె మండల కన్వీనరు రామమునిరెడ్డి డిమాండ్ చేశారు. ఎందుకంటే ఐదేళ్ల జగన్ పరిపాలనలో సొంత నియోజకవర్గం పులివెందులను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ప్రగల్భాలు పలికారని ఆయన గుర్తుచేశారు. వేంపల్లెలో రోడ్ల పరిస్థితి, రూ.14కోట్లతో నిర్మించిన జిల్లా పరిషత్ బాలుర, బాలికల హైస్కూల్ భవనాల పరిస్థితి, రూ.2కోట్లతో నిర్మించిన పార్కు, ఐదు మండలాలకు అనువుగా ఉన్న వేంపల్లె ప్రభుత్వాసుపత్రి పరిస్థితి, నాసిరకంగా నిర్మించిన ఫైర్‌స్టేషన్ భవనాలను చూసేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలని రామమునిరెడ్డి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో మీ మండల నాయకులు రవికుమార్‌రెడ్డి వేంపల్లె మండలాన్ని సర్వనాశనం చేశాడన్నారు. ఇక్కడ ఉన్న ప్రకృతి సంపదను దోచుకుని, సంపాదించుకునే దానిపై పెట్టిన శ్రద్ధ అభివృద్ధి పనులపై పెట్టలేదన్నారు. ఇష్టానుసారంగా రోడ్ల విస్తరణ పనులు మొదలు పెట్టి ప్రజలను, వ్యాపారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. వేంపల్లె పట్టణంలోని ప్రధాన రోడ్లతో పాటు ప్రతి సందులో అండర్‌డ్రైనేజి పేరుతో రోడ్లను మొత్తం నాశనం చేశారన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా పెద్దపెద్ద గుంతలు పడి నడవడానికి కూడా ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన జిల్లా పరిషత్ బాలుర, బాలికల హైస్కూల్ భవనాలు వర్షాలకు కారుతున్నాయని అన్నారు. రూ.2కోట్లతో నిర్మించిన ఫైర్‌స్టేషన్ కూడా నాసిరకం పనులతో కూలిపోయే స్థితిలో ఉందన్నారు. పార్కులో డ్రైనేజి వ్యవస్థ సరిగా లేక వర్షం పడితే మొత్తం బురదమయం అవుతోందన్నారు. మీ ఐదేళ్ల పరిపాలనలో వేంపల్లె పట్టణ అభివృద్ధి జరగలేదన్నారు. ఒక్కసారి జగన్‌మోహన్‌రెడ్డి రెండు రోజుల కడప జిల్లా పర్యటనలో భాగంగా వేంపల్లె పట్టణంలో కూడా పర్యటిస్తే ఇక్కడ మీకు ఓట్లు వేసిన ప్రజలు పడుతున్న కష్టాలు ఏంటో తెలుస్తాయని మునిరెడ్డి అన్నారు.

అంతర విద్యాలయాల పోటీలకు ట్రిపుల్‌ఐటీ విద్యార్థుల ఎంపిక

వేంపల్లె, అక్టోబరు 23, ప్రభాతవార్త :

నూజివీడు క్యాంపస్‌లో నిర్వహించిన ఆర్జీయూకేటీ అంతర కళాశాలల పోటీలలో వివిధ క్రీడాంశాలలో ఆర్.కె.వ్యాలీ విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు ఆలిండియా, సౌత్‌జోన్ విశ్వవిద్యాలయాల పోటీలకు ఎంపికయ్యారు. వీరందరు వివిధ విశ్వవిద్యాలయాలలో నిర్వహించే పోటీలకు ఆర్జీయూకేటీ తరపున పాల్గొంటారు. ఎంపికైన విద్యార్థులను వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్, డైరెక్టరు వివిఎస్ కుమారస్వామి గుప్తా, ఏవో రవికుమార్, తదితరులు అభినందించారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

వేంపల్లె, అక్టోబరు 23, ప్రభాతవార్త :

వేంపల్లె శ్రీచైతన్య పాఠశాల 8వ తరగతి విద్యార్థి పి.ధర్మప్రభాకర్‌రెడ్డి జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి తెలిపారు. బుధవారం పాఠశాలలో ఆయన విద్యార్థిని అభినందించారు. బయనపల్లెలోని ఎస్‌వి హైస్కూల్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన పోటీలలో ధర్మప్రభాకర్‌రెడ్డి ప్రతిభ చూపారన్నారు. పీఈటీ కృష్ణప్రసాద్‌ను ఆయన అభినందించారు.

ధనుష్‌కుమార్‌ను పరామర్శించిన తులసిరెడ్డి

వేంపల్లె, అక్టోబరు 23, ప్రభాతవార్త :

వేంపల్లెకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాలం సుబ్బరాయుడు కుమారుడు ధనుష్‌కుమార్‌ను ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసిరెడ్డి బుధవారం పరామర్శించారు. ఇటీవల ప్రమాదవశాత్తు ధనుష్‌కు కాలు విరిగింది. కడపలో చికిత్స చేయించుకుని వేంపల్లెకు వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న తులసిరెడ్డితోపాటు కాంగ్రెస్ నాయకులు ఆయనను పరామర్శించారు.

వీధిలైట్లు వెలిగించేందుకు అధికారుల చర్యలు

పులివెందుల రూరల్, అక్టోబరు 23, ప్రభాతవార్త :

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన దారుల్లో వీధిలైట్లు వెలిగించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇందుకు సంబంధించి బుధవారం పార్నపల్లె రోడ్డులో జరుగుతున్న పనులను కమీషనరు రాముడు పరిశీలించారు. సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు.

దోమకాటుతోనే విషజ్వరాలు వ్యాప్తి

తొండూరు, అక్టోబరు 23, ప్రభాతవార్త :

దోమకాటుతోనే విషజ్వరాలు వ్యాప్తి చెందుతాయని తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అన్నారు. ఆయన ఆదేశాల మేరకు బుధవారం వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి లార్వీ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఇళ్లల్లో లార్వా ఉనికి పర్యవేక్షించడంతో పాటు నిల్వ నీటలో దోమల ఉత్పత్తిని నివారించేందుకు అబేట్ పొడి, ఆయిల్‌బాల్స్ వేశారు. జ్వరాలతో బాధపడుతున్న వారి రక్తనమూనాలు సేకరించారు. వైద్య సిబ్బందిని సంప్రదించి చికిత్స చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో విజయమ్మ, ఎంపీహెచ్‌ఏలు పుల్లమ్మ, వీరాంజనేయులు పాల్గొన్నారు.

టక్కోలి గ్రామ పంచాయతీలో చెత్తబుట్టలు పంపిణీ

సిద్దవటం, అక్టోబరు 23, ప్రభాతవార్త:

సిద్దవటం మండలం టక్కోలి గ్రామ పంచాయతీ బీసీ కాలనీలో మహిళలకు జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో చెత్త బుట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెత్త సేకరణలో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలతో చెత్త బుట్టలు గ్రామ మహిళలకు పంపిణీ చేశామని గ్రామంలో ప్రతి రోజు ఉదయం గ్రామాల్లో హరిత రాయబారులు తీసుకువచ్చే గ్రీన్ అంబాసిడర్ వాహనంలో, తడి చెత్త, పొడి చెత్త వేరుగా చేసి వాహనంలో వేయాలని గ్రామ ప్రజలకు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలు గ్రామ సర్పంచులు ఆధ్వర్యంలో అభివృద్ధి చెందే విధంగా మా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటోందని వైసీపీ ప్రభుత్వంలో సర్పంచులకు ఎలాంటి అధికారం లేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు కార్యదర్శి నాగమునిరెడ్డి, గ్రామ సెక్రటరీ శివయ్య, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి

సిద్దవటం, అక్టోబరు 23, ప్రభాతవార్త:

సిద్దవటం మండలంలోని ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ కోటపాటి సుబ్బమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జిల్లా వాసి సీఎంగా ఉన్నప్పటికీ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారు. రాయలసీమ అంతర్భాగమైన ఉమ్మడి కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని పరిశ్రమ ఏర్పడితే విద్యార్థులకు, మహిళలకు, ఇతరులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆమె తెలిపారు. రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ త్వరగా ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసి రాయలసీమ ప్రాంత వాసులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆమె కోరారు.

వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

సిద్దవటం, అక్టోబరు 23, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన సిద్దవటం పోలీసు స్టేషన్‌లో మండల ఎస్సై చిరంజీవి బుధవారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ సైబర్ క్రైం నివారించడంపై యువత పాత్ర ఉండాలని పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా గురువారం 24న జిల్లా పరిషత్ హైస్కూల్లో 9, 10 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలుస్కూలు యాజమాన్యంతో కలిసి కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. పోటీలలో విజేతలుగా ముగ్గురిని ఎంపిక చేసి కడప జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్తామని ఎస్సై తెలిపారు.

రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రికి వినతిపత్రం సమర్పించిన కుప్పాల

సిద్దవటం, అక్టోబరు 23, ప్రభాతవార్త:

రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్య ప్రసాదును బుధవారం రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆర్గనైజర్ సెక్రటరీ కుప్పాల వెంకట సుబ్బయ్య ఏపీ సచివాలయంలో కలిసి సిద్దవటం మండల భూ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పలు గ్రామాల్లో గత వైసీపీ ప్రభుత్వంలో నిరుపేదల ఇళ్ల స్థలాలు భూములు ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని అన్యాక్రాంతం చేశారని వాటిపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన అన్నారు.

విష జ్వరాలు వస్తున్న ప్రాంతాలలో మెడికల్ క్యాంపు

ముద్దనూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త:

ముద్దనూరు మండల కేంద్రంలోని కొత్తకోట ఎస్‌వి గురి కాలనీ, ఎస్సీ కాలనీలో విష జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఎంపీడీఓ ముకుంద రెడ్డి బుధవారం నాడు ఆ కాలనీలో పర్యటించారు. అక్కడ మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్న డాక్టర్ కరిష్మాని ప్రజల ఆరోగ్య పరిస్థితిని గురించి చర్చించారు. తర్వాత కాలనీ వాసులు దోమలు, పందులు ఎక్కువగా ఉన్నాయని వినతిపత్రం అందజేశారు. వెంటనే ఈ కాలనీలలో బ్లీచింగ్ చల్లమని, ఫాగింగ్ చేయించమని, పందుల యజమానులను పిలిపించి పందులను ఊరికి దూరంగా ఉంచమని పంచాయతీ కార్యదర్శి నరసింహులును ఎంపీడీఓ ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణీలకు, బాలింతలకు ఆరోగ్యంపై అవగాహణ

ముద్దనూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త:

ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉప్పలూరు సచివాలయాన్ని జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారి రమేష్ రెడ్డి బుధవారం నాడు తనిఖీ చేశారు. గర్భిణీలు, కిశోర్ బాలికలు, బాలింతల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని, రక్తహీనత లేకుండా చూడాలని, ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేయాలని వైద్య సిబ్బంది, ఆశాలను, సీహెచ్‌ఓలకు కోరారు. అదేవిధంగా హెచ్‌యం ఐఎస్ పోర్టల్, ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో వ్యాధి నిరోధక టీకాలు, గర్భిణీ స్త్రీలను, చిన్న పిల్లల నమోదు 100శాతం పూర్తి చేయాలని అన్నారు. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీకాంత్, ఏఎస్ఓ జాకబ్, డిఎస్ఓ రాజశేఖర్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ శోభాకుమారి, ఫార్మాసిస్ట్ జగదీష్, ల్యాబ్ టెక్నీషియన్ జాసన్, హెల్త్ అసిస్టెంట్స్ నజీర్, ఓబులేస్, వైద్య సిబ్బంది, సిహెచ్‌ఓలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అబ్బాయి చేతిలో హత్యకు గురైన బాబాయ్

గోపవరం, అక్టోబర్ 23 (ప్రభాతవార్త):

అబ్బాయి చేతిలో బాబాయ్ హత్యకు గురైన సంఘటన మండలంలోని శ్రీనివాసపురంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఈ మేరకు వివరాలలోకెళితే తిప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రతిరోజూ మద్యం సేవిస్తూ తల్లితో గొడవపడేవాడు. ఈ మేరకు అతని బాబాయి తిప్పిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి (48) ఇంట్లో గొడవ పడడం తగదని అతనిని వారిస్తూ ఉండేవాడు. ఈ నేపథ్యంలో రోజూ మాదిరే మంగళవారం కూడా భాస్కర్‌రెడ్డి మద్యం సేవించి తల్లితో గొడవ పడుతుండగా విషయాన్ని గమనించిన వెంకటసుబ్బారెడ్డి సర్దిచెప్పేందుకు వెళ్లగా మద్యం మత్తులో కత్తితో పొడిచినట్లు బంధువులు తెలిపారు. ఈ మేరకు అత్యవసర చికిత్స నిమిత్తమై బాధితుడిని బద్వేలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బద్వేలు ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు. బుధవారం నిందితుడిని పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం.

విధ్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

ముద్దనూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త:

ముద్దనూరు టౌన్‌లోని బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా డిప్యూటి విద్యాశాఖ అధికారి కృష్ణప్ప బుధవారం నాడు పరిశీలించారు. విధ్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విధ్యార్థులతో మాట్లాడుతూ బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపారు. అనంతరం పాఠశాలల్లో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విధ్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం విధ్యార్థుల పర్మనెంట్ అకౌంట్ నెంబర్ విధానంపై ప్రధానోపాధ్యాయులు, విధ్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉల్లి, వేరు శనగ పంటలపై అవగాహణ

దువ్వూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త:

మండలంలోని రామాపురం గ్రామంలో పొలం పిలుస్తుంది గ్రామమభ మరియు పొలాల క్షేత్ర పరిశీలనలో మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎక్కువగా ఉల్లి, అరటి, వేరుశనగా ప్రధానంగా ఉల్లి పంటలో అధిక తేమ శాతం ఉండడం, వేరు కుళ్లు వచ్చే అవకాశం ఉందని దీనికి గాను రెండు గ్రాములు హెక్టాకొ నజోల్ నీటిలో గలిగే ఎరువులు 19:19:19ఐదు గ్రాములు ఒక లీటర్ నీటితో కలిపి ఉల్లి పంటపై పిచికారి చేయాలని అలాగే వేరుశనగా పంటలో 35రోజుల నుంచి 45రోజులు ఎకరాకు 200కిలోలు జిప్సం వాడాలని జిప్సంలో కాల్షియం సల్ఫర్ ఉండటం వలన వేరుశనగ నూనె శాతం బాగా పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల జాయింట్ సెక్రటరీకి ఘనస్వాగతం

బ్రహ్మంగారిమఠం, అక్టోబర్ 23 (ప్రభాతవార్త):

ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని జగదుర్గరు శ్రీ మద్విరాఉట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామిని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల జాయింట్ సెక్రటరీ శివరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు దేవస్థాన ఫిట్ పర్సన్ శంకర్‌బాలాజీ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన జగన్మాత ఈశ్వరీదేవిని దర్శించుకున్నారు. ఇందులో భాగంగా మఠాధిపతి సోదరుడు సంపత్‌కుమార్‌స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డిసీవో జయ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు బసిరెడ్డి, సుమిత్ర, బొల్లురామ్మోహన్ లుపాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కాలువపల్లె పాఠశాల విద్యార్థిని

గోపవరం, అక్టోబర్ 23 (ప్రభాతవార్త):

మండలంలోని కాలువపల్లె జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థిని కె. సుప్రజ కడపలో జరిగిన పోటీలలో అండర్ 14 కబడ్డీబాలికల విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. విజయకుమారి, వ్యాయామ ఉపధ్యాయుడు జయరాం నాయక్‌లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ సుప్రజ విద్యతోపాటు ఆటల పోటీలలో ముందుండడం అభినందనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా ఆమెను తోటి విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

మాజీ సీఎంను కలిసిన వైసీపీ నాయకులు

బద్వేలు అర్బన్, అక్టోబర్ 23 (ప్రభాతవార్త):

రామాంజనేయనగర్‌లో దస్తగిరమ్మ అనే విద్యార్థిని హత్యకు గురైన విషయం విధితమే. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన ఈ ఘటనపై స్పందిస్తూ మాజీ సిఎం జగన్ మోహన్‌రెడ్డి బుధవారం బద్వేలు పట్టణానికి విచ్చేసిన సందర్భంగా పీపీకుంట హెలిప్యాడ్ వద్ద ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ డిసి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, వైసీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ కల్లూరి రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మాజీ కుడా చైర్మన్ గురుమోహన్, మాజీ స్టేట్ డైరెక్టర్ సుందరరామిరెడ్డి, కేశవరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు గోపాలస్వామి, సాయి క్రిష్ణ, పుత్తా శ్రీరాములు, వంకెల పోలిరెడ్డి, యద్దారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గానుగపెంట శ్రీనయ్య, రమేష్‌బాబు, ఎస్‌వి.సుబ్బారావు, అంబవరం వెంకటేశ్వర్లు, భూమిరెడ్డిఓబుళరెడ్డి, శింగసాని శివయ్య, తుమ్మిశెట్టి సునీల్, బిజ్జం రమణ, రామనబోయిన శ్రీనివాసులు యాదవ్,తోట నాగేశ్వరరావు, సరిటా మౌలాలి, పంగా చెన్నక్రిష్ణారెడ్డి ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అక్కడి నుండి బయలుదేరి రామాంజనేయనగర్‌లోని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.

కారు ఢీ కొని రైతుకు తీవ్రగాయాలు

మదనపల్లెక్రైం, అక్టోబర్ 23 ప్రభాతవార్త :

కారు ఢీ కొట్టడంతోరైతు తీవ్రంగా గాయపడినట్లు బుధవారం సాయంత్రం ములకలచెరువు సిఐ రాజా రమేష్ తెలిపారు. మండలంలోని గూడుపల్కెడ చెందిన రైతు క్రిష్ణప్ప సొంతపని మీద బైకులు మొలకలచెరువుకు వచ్చి కదిరి రోడ్డులోని పెట్రోల్‌బంకులు పెట్రోలు పట్టుకొన్నాడు. తిరిగి ములకలచెరువుకు వచ్చేందుకు రోడ్డుపైకి రాగానే కదిరివైపు నుంచి వస్తున్న ఓ కారు క్రిష్ణప్పబైకును వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కాళ్ళు తీవ్రంగా గాయపడ్డ బాదితున్ని స్థానికులు 108లో హుటాహుటిన మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరిశీలించి మెరుగైన వైద్యం కోసం రుయాకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రాజారమేష్ తెలిపారు.

చింతపండు క్లస్టర్‌ను సద్వినియోగం చేసుకోండి

టిడిపి నేత జయచంద్రారెడ్డి

కుమ్మర కుటీర పరిశ్రమను సందర్శించిన టిడిపి నాయకులు

మదనపల్లెక్రైం, అక్టోబర్ 23 ప్రభాతవార్త :

మండలంలోని కంటేవారిపల్లె వద్ద ఉన్న చింతపండు క్లస్టర్‌ను మహిళలకు ఉపాధి కల్పించేలా సద్వినియోగం చేసుకోవాలని తంబళ్లపల్లె టిడిపి ఇన్‌చార్జ్ దాసరిపల్లె జయచంద్రారెడ్డి సూచించారు. బుధవారం కంటేవారిపల్లె వద్ద నిరుపయోగంగా ఉన్న చింతపండు క్లస్టర్‌ను ఆయన పరిశీలించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ఖాదీ పరిశ్రమ పథకం కింద నిర్మించారని నిరుపయోగంగా వదిలివేయడంతో కోట్లాదిరుపాయలు దుర్వినియోగం అవుతాయని వెలుగుద్వారా మహిళలకు చింతపండు తయారీని ప్రారంభించారని అధికారులను కోరారు. అంగళ్ళు వద్ద ఉన్న కుమ్మర కుటీర పరిశ్రమను సందర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడి తయారై వివిధ రకాల మట్టిబొమ్మలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించి కుమ్మరులకు ఆర్థికంగా లబ్ది చేకూరేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా కుమ్మరులు అంగళ్ళు సమీపంలోని హైవే రోడ్డుపక్కన స్టాల్స్‌ను ఏర్పాటు చేసుకునేందుకు స్థలాన్ని కేటాయించాలని జయచంద్రారెడ్డికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె సమన్వయకర్త సీడ్ మల్లికార్జుననాయుడు, వెలుగు కోఆర్డినేటర్ గంగాధర్, ఏపీఎం నీరజ, ఏపీఓ శ్రీనివాసులు, నాయకులు రాఘవరెడ్డి, ఎల్లారెడ్డి, డిఆర్.వెంకటరమణారెడ్డి, అయూబ్‌బాషా, పూస వెంకటరమణారెడ్డి, రుద్రా బాలక్రిష్ణ, రాజారెడ్డి, తిరుమల, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూగ్రామసభలు

గ్రామసభలో మాట్లాడుతున్న తహశీల్దార్

మదనపల్లెక్రైం, అక్టోబర్ 23 ప్రభాతవార్త :

మండలంలోని భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నామని తహశీల్దార్ నిర్మలాదేవి తెలిపారు. ఇందులో భాగంగా కురిజల గ్రామం

కె.యెర్రగుడి గ్రామ పరిదిలో పొలం పిలుస్తోంది

చక్రాయపేట,అక్టోబర్ 23 ,ప్రభాతవార్త:

ఈ రోజు చక్రాయపేట మండలము,కె.యెర్రగుడి గ్రామ పరిదిలోని బి.ఎన్ తండా మరియు ఏర్రగుడి గ్రామము లో పొలం పిలుస్తోంది కార్యక్రమము పులి వెందుల సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమము ద్వారా వ్యవసాయ, అనుబంధ శాఖలను గ్రామాలకు పంపి వ్యవసాయ, ఉద్యన, ప్రకృతి వ్యవసాయం. పశు వైద్య పథకాలను నేరుగా గ్రామ సభ ద్వారా వివరించడం జరుగుతోంది. ఎ.డి.ఎ గారు మాట్లాడుతూ, చక్రాయపేట మండలములోని ఎర్రగుడి గ్రామము వెనుకబడిన, వర్షాధార ప్రాంతము అని,కంది 400 ఎకరాలు సాగు ఉన్నదని కంది పంట శాఖీయ, పూత దశలో ఉన్నదని, వేప నూనె 5 ఎమ్ఎల్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. ఆకుచుట్టు పురుగు,మారుక మచ్చల పురుగు సమస్య ఉంటే అసిఫేట్ గాని లేదా నోవాల్యూరోన్ పిచికారి చేసుకోవాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఘన జీవామృతం, ద్రవ జీవామృతం తయారీ విధానం చేసి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎడిఎ(ఆర్) పులివెందుల ప్రభాకర్ రెడ్డి, మండల వ్యవసాయాధికారి నవంత్ బాబు, ఎంపీఈఓ ప్రసాద్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలు సత్వరమే పరిష్కారం

తహశీల్దార్ ధనాంజనేయులు

గ్రామసభలో మాట్లాడుతున్న దృశ్యం

మదనపల్లె, అక్టోబర్ 23 ప్రభాతవార్త :

రెవెన్యూ సదస్సులు తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకొంటున్నామని తహశీల్దార్ దనాంజనేయులు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మండలంలోని రీ సర్వే జరిగిన తవళం పంచాయితీలో బుధవారం గ్రామసభలు ద్వారా ధరఖాస్తులు తీసుకొన్నామని అర్జీదారులకు రసీదులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌తో పాటు డిటి శ్రీనివాసరావు, ఆర్ఐ రామ్‌ప్రసాద్, మండల సర్వేయర్ గోఫి, మంజునాథ్‌లతో పాటు సచివాలయ సర్వేయర్లు, విఆర్ఓలు మంజునాథ్, శ్రీనివాస్, తులసి, శివకుమార్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు. దాదాపు 60మంది పట్టాపాసుబుక్కులపై తమ సమస్యలను అర్జీ రూపంలో రెవెన్యూ సమస్యలో అధికారుల దృష్టికి తెచ్చారు.

రైతుల సమస్యలు పరిష్కరించేందుకే రీ సర్వేపై గ్రామసభలు

- తహసీల్దారు మహేశ్వరీభాయ్

కలికిరి, అక్టోబరు 23, ప్రభాతవార్త:

రైతుల సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం రీ సర్వేలో వచ్చిన భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు మహేశ్వరీభాయ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పి.సంద్రవారిపల్లె పంచాయతీలో స్థానిక సర్పంచ్ జావీదా అధ్యక్షతన రీ సర్వేపై గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలో తహసీల్దారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ రీ సర్వేపై రైతులు వివిధ సమస్యల సమర్పించడంతో వాటిపై ప్రభఉత్వం రీ సర్వేపై ఆదేశించడంతో వాటి సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. బుధవారం జరిగిన గ్రామసభలో రైతుల నుంచి 21 అర్జీలు వచ్చినట్లు తహసీల్దారు తెలిపారు. ఈ అర్జీలు ఆన్‌లైన్ చేసి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. కలికిరి మండల సర్వేయర్ రెడ్డప్ప, స్థానిక ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా దసరా వేడుకలు

కలికిరి, అక్టోబరు 23, ప్రభాతవార్త:

కలికిరి పీఎస్‌లో బుధవారం సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణంలో అమ్మవారి విగ్రహాలకు పూజలు చేసి ఆయుధ పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై మధుసూదనాచారి, స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ రాధాకృష్ణ, పోలీసు సిబ్బంది, అర్చకులు రామచంద్ర శాస్త్రి, పలువురు పాల్గొన్నారు.

కలికిరి మండలానికి ఇద్దరు వీఆర్వోల నియామకం

కలికిరి, అక్టోబరు 23, ప్రభాతవార్త:

కలికిరి మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీకి వీఆర్‌వోగా సురేష్‌కుమార్‌రెడ్డిని, అలాగే పత్తేగడ పంచాయతీ వీఆర్వోగా వై.వి.రమణను నియమిస్తూ జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. వారు గురువారం వీఆర్వోలుగా తహసీల్దారు మహేశ్వరీభాయ్ సమయంలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

సంక్షేమ హాస్టల్ తనిఖీ

చిన్నమండెం,అక్టోబర్ 23, ప్రభాతవార్త:

హైకోర్టు ఆదేశాల మేరకు బుధవారం చిన్నమండెం మండలం సంక్షేమ హాస్టల్ (ఎస్‌డబ్ల్యూ ఎస్సీ) బాలుర నందు తనిఖీ చేశారు. హాస్టల్ విద్యార్థులను తరగతి గదులతో పాటు నిద్రించే గదులు, వంట గదులు స్టోర్ రూమ్, మరుగుదొడ్లులను తనిఖీ చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని, సమస్యలుంటే తమ దృష్టికి తీసుకరావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. సంబంధిత అధికారులకు తెలియజేస్తామన్నారు. ప్రభుత్వ నిబంధన మేరకు విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల వసతులను అందజేయాలని వసతి గృహ సంక్షేమ అధికారులను సూచించారు. వసతి గృహ సంక్షేమ అధికారులను సూచించారు. ఆయన వెంట ఐదో అదనపు జిల్లా జడ్జి ఎస్.కృష్ణన్ కుట్టి, కోర్టు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం జమ్మలమడుగు డివిజనల్ ఛైర్మన్‌గా షేక్ షెక్షావల్లీ

జమ్మలమడుగు, అక్టోబరు 23, ప్రభాతవార్త:

కడప జిల్లా జమ్మలమడుగుకు చెందిన షేక్ షెక్షావలీ ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం జమ్మలమడుగు డివిజనల్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. బుధవారం కడప పట్టణంలోని పాత బస్టాండు సమీపంలోని శ్రీ అవధూతేంద్రస్వామి కల్యాణ మండపంలో జరిగిన కడప జిల్లా సభ్యుల సర్వసభ్య సమావేశానికి ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం వ్యవస్థాపకులు మరియు జాతీయ ఛైర్మన్ కాసల కోనయ్య హాజరై పలు అంశాలు చర్చించారు. అనంతరం కాసల కోనయ్య చేతుల మీదుగా జమ్మలమడుగు డివిజనల్ ఛైర్మన్‌గా షేక్ షెక్షావలీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రాథమికోన్న పాఠశాలలకు మరుగుదొడ్లు సామాగ్రి పంపిణీ

సామాగ్రిని పంపిణీ చేస్తున్న ఎంఇఓ వెంకటసుబ్బయ్య

లక్కిరెడ్డిపల్లె,అక్టోబర్ 23, ప్రభాతవార్త:

మండల పరిధిలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల మరుగుదొడ్లకు సంబంధించిన సామాగ్రిని మండల విద్యాశాఖ అధికారి వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తోన్న సామాగ్రిని ప్రతి పాఠశాల సద్వినియోగం చేసుకొని పాఠశాల అభివృద్ధికి పాటు పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ-2 వెంకటసుబ్బయ్య, సీఆర్‌పిలు మల్లిఖార్జున, బాబా ఫక్రుద్దీన్, చంద్రకళ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

వివక్షతకు గురైన మహిళలు వన్‌స్టాప్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోండి

లక్కిరెడ్డిపల్లె,అక్టోబర్ 23, ప్రభాతవార్త:

వేధింపులకు గురై బయటకు చెప్పుకోలేని మహిళలు బాలికలకు మనోధైర్యం కల్పించడమే వన్ స్టాప్ సెంటర్ ముఖ్య ఉద్దేశమని ఓఎస్‌సి సిబ్బంది అన్నారు. బుధవారం ఓదివీడు, ఎర్రంరెడ్డిగారిపల్లెలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఓఎస్‌సి సిబ్బంది మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత సమస్యలతో కేంద్రానికి వచ్చే వారికి న్యాయపరమైన సూచనలతో సహా అన్ని రకాల సేవలను అందిస్తుందని అన్నారు. న్యాయ, వైద్య, పోలీసు శాఖల సమన్వయంతో బాధిత మహిళకు న్యాయం జరుగుతుందని తెలిపారు. గృహహింస, వరకట్న వేధింపులు, అత్యాచార ఘటనలు లాంటివి ఏవి చోటు చేసుకున్నా హెల్ప్‌లైన్ 181కు ఫోన్ చేస్తే తక్షణమే వారికి సాయం చేయడానికి స్పందిస్తోందని, అంతే కాకుండా వివిధ సమస్యల పరిష్కారానికి సంప్రదించి సలహాలు పొందవచ్చని నిర్వాహకులు సూచిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళ శిశు సంక్షేమ శాఖ ద్వారా జిల్లా కేంద్రాల్లో ఓఎస్‌సి కేంద్రం ఏర్పాటు చేసింది. ఈ కేంద్రంను బాధిత మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది షేక్. హసీనా, రెడ్డి ప్రసన్న, సుజాత, గ్రామీణ మహిళలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

లక్కిరెడ్డిపల్లె,అక్టోబర్ 23, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ కార్యాలయం సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆదిమూలం శ్రీనివాసులు అనే వ్యక్తికి తీవ్ర గాయాలైయ్యాయి. అనంతపురం గొల్లపల్లెకు చెందిన శ్రీనివాసులు సూపర్‌ఎక్స్ సెల్‌లో వస్తుండగా ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి కిందపడి తలకు, శరీరానికి తీవ్ర గాయాలైయ్యాయి. లక్కిరెడ్డిపల్లె హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ముజిహిద్‌బాష గాయపడిన వ్యక్తిని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స నిర్వహించి పరిస్థితి విషమించడంతో 108 వాహనం ద్వారా కడప రిమ్స్‌కు తరలించారు.

దుకాణాలు నిబందనల మేరకు ఏర్పాటుచేసుకోవాలి

పీలేరు, అక్టోబరు 23 ప్రభాతవార్తః

దీపావళి సందర్భంగా ఏర్పాటుచేసుకునే టపాకాయల దుకాణాలను నిబందనల మేరకు దుకాణ యజమానులు నిర్వహించుకోవాలని తహశీల్దారు భీమేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో టాపాసుల దుకాణాల ఏర్పాటు స్థలాన్ని అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు దుకాణాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. రెవెన్యూ సర్వేయర్ స్కెచ్ ప్రకారం ఉండాలని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో సీఐ యుగంధర్, అగ్నిమాపక కేంద్ర అధికారి మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సన్మానం

పీలేరు, అక్టోబరు 23 ప్రభాతవార్తః

స్థానిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయంలో ఏపీజీవైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు అధ్యక్షతన సాంఘిక సేవలో గౌరవ డాక్టరేట్ అందుకున్న జానం గంగిరెడ్డిని పూలమాలలతో దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈసభకు ముఖ్య అతిధులుగా ఈఓ గురుమోహన్, సీనియర్ పాత్రికేయులు పఠాన్ జాకీర్, పాల్గొని మాట్లాడుతూ జానం గంగిరెడ్డి ఏపీడైరీలో ఉద్యోగిగా 18 సంవత్సరాలుగా విష్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నిరుద్యోగ ఉపాధ్యాయులకు ఉచిత శిక్షణ ఇచ్చి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎదిగేందుకు తన వంతు కషిచేశారు. ఈకార్యక్రమంలో అమీర్, మౌలా, మాలమహానాడు నాయకులు, గట్టప్ప, దరణ్‌కుమార్, మల్లికార్జున, చాన్‌బాషా మహబూబ్‌బాషా, షైన్ సొసైటీ అధ్యక్షులు బాబ్‌జాన్, చిరంజీవి, కోర్ స్వచ్ఛంద సభ్యులు రాజమ్మ, రెడ్డిరాణి, షాహినా, ఎన్ఎస్‌యుఐ నాయకులు అమతతేజ, దుబ్బా శ్రీకాంత్, సంపత్‌కుమార్, మేముసైతం సమాజం కోసం వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ షాహిన్ షా, మాషా అల్లా ఆటోయూనియన్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక దక్పధంతో కుల గనన చేపట్టాలి

పీలేరు,అక్టోబరు 23ప్రభాతవార్తః

మాలల అభివద్ధికి భవిష్యత్ తరాల శ్రేయస్సుకోరి ప్రభుత్వం కుల గనన చేపట్టాలని ఎంఎం ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నక్క వెంకటరమణ ఆద్వర్యంలో మండలతహశీల్దారు భీమేశ్వరరావుకి వినతిపత్రం అందజేసి ప్రభుత్వాన్ని కోరడమైంది. భారతదేశ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ఎస్సీ కుల వర్గీకరణ నిమిత్తం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లాలు, మండలాలు గ్రామ పంచాయతీల వారిగా మాలల వర్గీకరణ చేపట్టాలి. మాలల భవిష్యత్తు తరాల వారికి వర్గీకరణ ఎటువంటి ఆవరోదం కాకూడదు. వర్గీకరణ చేయడం వలన మాల మాదిగ కులాలుగా పిలవబడే రెండు కులాల వారు ఎవరికి వారు నష్టపోయామనే భావన కలగకుండా ఆయా రాష్ట్రాల జిల్లాలు నియోజకవర్గాల వారిగా సామాజిక దక్పధంతో ఆర్థిక వెనుకబాటు తనంతో కులగనన చేపట్టాలని ప్రభుత్వాన్ని ఎంఎం ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం నారాయణ నియోజకవర్గాల వారిగా నిష్పక్షపాతంగా ప్రత్యేక బందాలతో వర్గీకరణ కార్యక్రమం చేపట్టాలని ఎంఎం ఐక్యవేదిక తరఫున ప్రభుత్వాన్ని నారాయణ డిమాండు చేశారు. విద్య, ఉద్యోగం, ఉపాధి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు మాకు కేటాయించినప్రత్యేక నిధులను సరైన లబ్దిదారులకు అందాలి, అనగారిన కులాలుగా పిలవబడే (ఎస్సీ) మాల ,మాదిగలు అభివద్ధికి నోచుకోని సంపన్న కులాలుగా చెప్పుకునే విధంగా అభివద్ధి చేయడానికి ప్రభుత్వాలు, మేధావులు, రాజకీయ రంగాలు కలిసి వర్గీకరణ రూపకల్పన చేయాలని ఎంఎం ఐక్యవేదిక పీలేరు మండల తహశీల్దారు వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో రామాంజులు, రామచంద్రయ్య, మల్లికార్జున, నారాయణ, ఇరగన్న, మురళి, గోపి, శివానందన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు వ్యవసాయం అవసరమే

పీలేరు, అక్టోబరు 23 ప్రభాతవార్తః

ఉన్నత విద్యతో పాటు వ్యవసాయంపై అవగాహన కూడా అవసరమేనని వక్షశాస్త్ర అధ్యాపకురాలు జ్ఞానశ్రీ అన్నారు. స్థానిక సీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో బాటని అధ్యాపకురాలుగా పనిచేస్తున్న జ్ఞాన శ్రీ తమ బీఎస్సీ సైన్సు చదువుతున్న విద్యార్థులకు పాఠ్యాంశాలనే కాకుండా పొలం నుంచి కంచంలోకి ఆహారం ఎలా వస్తోందన్న దానిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈక్రమంలో కళాశాల ఆవరణలో ఉన్న ఖాళీ స్థలాన్ని పెరటితోట పెంపకంగా మార్చి విద్యార్థులచే పది రకాల కూరగాయలను పంపిచడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జ్ఞానశ్రీ మాట్లాడుతూ ప్రతి మనిషికి విద్యార్థి దశ నుంచే వ్యవసాయంపై అవగాహన కల్పించుకుని తమ ఇంటి ఆవరణంలో, తోటపెంపకం చేసుకుని ఆరోగ్యకరమైన పంటలని పండించుకోవాలని కోరారు. మొదటి, ద్వితీయ సంవత్సరాల విద్యార్థులు తమకు కూరగాయలు ఆకుకూరలను పండించుకునే విధానంపై అవగాహన కల్పించిన తమ అధ్యాపకురాలు జ్ఞానశ్రీ, కళాశాల కరెస్పాండెంట్ విజయభాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లావణ్యలకు కతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా 33వ రైజింగ్ డే ఆవిర్భావ దినోత్సవం

ఓబులవారిపల్లె, అక్టోబరు 23, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట ఏపీఎండీసీ ఆవరణంలో బుధవారం ఘనంగా 33వ రైజింగ్ డే కార్యక్రమాన్ని ఎస్పై శివ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. భద్రత ప్రత్యేక దళం పోలీసు సిబ్బంది ద్వారా రక్షణకు సంబంధించిన సలహాలు, సూచనలు వివరించారు. మంగంపేట ముగ్గురాయి తరలిపోకుండా భద్రత దళం పట్టుదలతో పనిచేస్తోందని అలాగే ఏపీఎండీసీకి సంబంధించిన మెటీరియల్‌ను కాపాడుతోందన్నారు. అనంతరం రక్షణ విషయంలో రక్షణ దళం ఏపీలో అనేక అవార్డులు పొందారన్నారు. కేశవ కేక్ కట్ చేసి పోలీసు అధికారులకు తదితరులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై విశ్వనాథ్ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం

ఓబులవారిపల్లె, అక్టోబరు 23, ప్రభాతవార్త:

పట్టణాలలో వాహనాల రాకపోకలతో ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపడం, ద్విచక్ర వాహనాలను అడ్డు అదుపు లేకుండా రోడ్డుపై అడ్డం పెట్టడంతో స్కూలు బస్సులు, లారీలు రోడ్డుపై వెళ్లేటప్పుడు ప్రమాదాలు పొంచి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకుండా ప్రయాణికులు వెళ్లడంతో ప్రమాదాలు జరిగి గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి. ట్రాఫిక్ నియంత్రించేందుకు ఏ కూడలిలో పోలీసులు లేకపోవడం వల్లే ఇబ్బందులు వస్తున్నాయని వాహనదారులు వాపోతున్నారు. అలాగే సిగ్నల్ లైట్లు లేకపోవడం వల్ల మరింత ఇబ్బందికరంగా మారిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

రెవెన్యూ గ్రామసభలో భూ కబ్జాలపై ఫిర్యాదు

సిద్దవటం, అక్టోబరు 23, ప్రభాతవార్త:

సిద్దవటం మండలం శాఖరాజుపల్లి గ్రామ పంచాయతీ మొహిద్దీన్ సాహెబ్ గ్రామంలో బుధవారం మండల తహసీల్దారు మురాద్‌షావలీ ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించిన భూ సమస్యలపై వినతులు స్వీకరించి కొన్ని సమస్యలపై పరిష్కారం చేస్తామని ఆయన అన్నారు. రెవెన్యూ సదస్సులో భాగంగా తెదేపా మాజీ మండల అధ్యక్షులు సామ శ్రీనివాసులు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో శాఖరాజుపల్లి రెవెన్యూ పొలం సర్వే నెంబరు 459, 427/1లో సుమారు 10 ఎకరాల భూమి అన్యాక్రాంతం చేశారని ప్రభుత్వ కార్యాలయాల సెలవు దినాలలో జేసీబీ సాయంతో పనులు చేస్తూ ప్రభుత్వ భూములు ఆక్రమించుకోవడం జరిగిందని తహసీల్దారుకు ఫిర్యాదు చేశారు. తహసీల్దారు మాట్లాడుతూ ప్రభుత్వ పొలాలు భూ అన్యాక్రాంతం చేస్తే చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శివశంకర్, సర్పంచ్ శ్రీకాంత్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

మైనార్టీల సంక్షేమానికి కృషి

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

రాష్ట్ర మంత్రులతో ఎమ్మెల్యే

మదనపల్లె, అక్టోబర్ 23 ప్రభాతవార్త :

మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తానంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. బుధవారం విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన క్యాబినేట్ సమావేశం అనంతరం జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి బీసి జనార్థన్‌రెడ్డి, మైనార్టీశాఖామంత్రి ఫరూఖ్‌తో కలసి ఆయన మైనార్టీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనార్టీల సమస్యల పట్ల మంత్రి దృష్టికి తెచ్చారు. మైనార్టీలు అన్ని విధాల అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వక్ఫ్‌బోర్డు పటిష్టత, మైనార్టీ విద్యార్థుల విద్యాబలోపేతానికి చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి మైనార్టీల సంక్షేమం కోసం కృషిచేస్తున్నారన్నారు.

నిరుద్యోగుల సంక్షేమం పట్టని కూటమి ప్రభుత్వం

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మదనపల్లె, అక్టోబర్ 23 ప్రభాతవార్త :

నిరుద్యోగుల సంక్షేమం పట్టని కూటమి ప్రభుత్వం అంటూ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎద్దేవా చేశారు. బుధవారం ఏఐటియుసి కార్యాలయంలో అనుబంధ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో వాలంటీర్ల సమస్యలపై చర్చించకపోవడం దుర్మార్గం అన్నారు. కార్మికులు సమస్యలపై చర్చించలేదన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. మంత్రివర్గ సమావేశంపై వాలంటీర్లు ఎంతో ఆశతో ఎదురుచూసినా వారికి నిరాశే మిగిలిందన్నారు. అంగన్‌వాడీలు గతంలో చేపట్టిన సమ్మెకాలపు హామీలు, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 26న ఏఐటియుసి కార్యాలయంలో వాలంటీర్ల సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సలీంబాషా, ఉపాధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, అలివేలమ్మ, వెంకటలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్రిష్ణ చైతన్య నర్సింగ్ కళాశాలలో అవగాహన సదస్సు

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మదనపల్లె, అక్టోబర్ 23 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని నిమ్మనపల్లె రోడ్డులో ఉన్న శ్రీక్రిష్ణ చైతన్య నర్సింగ్‌కళాశాలలో బుధవారం నెహ్రూ యువకేంద్ర ఆదేశాల మేరకు గ్రామ జ్యోతి సొసైటి అధ్యక్షులురాలు సుబద్ర ఆధ్వర్యంలో మత్తుపదార్థాలు, మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డ్రగ్ ఇన్స్‌పెక్టర్ కేశవరెడ్డి మత్తుపదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే అనారోగ్యాలకు గురవుతారని, జ్ఞాపక శక్తి తగ్గుతుందని, మానసిక ఒత్తిడితో అందరికితో గొడవ పడుతారన్నారు. డాక్టర్ సుమన్‌కుమార్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. డాక్టర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వాడేవారు మానసిక స్థితి కోల్పోతారన్నారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, డాక్టర్ వసంత కుమార్ పాల్గొన్నారు.

నేడు చౌకదుకాణ డీలర్ల సమావేశం

మదనపల్లె, అక్టోబర్ 23 ప్రభాతవార్త :

అన్నమయ్యజిల్లా చౌకదుకాణాల డీలర్ల సమావేశం గురువారం పట్టణంలోని సిఎస్ఐ పంక్షన్‌హాలులో నిర్వహిస్తున్నట్లు అసోసియేట్ నాయకులు తెలిపారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ రేషన్‌డీలర్ల సమస్యలపై చర్చించడంతో పాటు భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా రేషన్‌డీలర్లకు ఉద్యోగ భద్రత కల్పించుటకుచర్చించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఎండియూ వ్యవస్థలపై రేషన్ డీలర్ల సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం డీలర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, ఇమామ్‌ఖాసీం, క్రిష్ణమూర్తి, ముంతాజ్, ఈసి సభ్యులు పాల్గొన్నారు.

బి ఎన్ తాండాలో పొలం పిలుస్తోంది

చక్రాయపేట,అక్టోబర్ 23,ప్రభాతవార్త:

బుధవారం నాడు చక్రాయపేట మండలంలోని ఎర్రగుడి గ్రామపంచాయతీ పరిధిలోని బిఎన్ తాండలో పొలం పిలుస్త

ఫస్ట్‌లెవల్‌కు అర్హత సాధించిన కడప శ్రీచైతన్య విద్యార్థులు

రక్షణ దళం 33వ రైజింగ్ దినం

రాజంపేట,అక్టోబర్ 23,ప్రభాతవవార్త :

ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 33వ ఆవిర్భావ దిరోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ ప్రత్యేక రక్షణ ధళం అసెంబ్లీ, హైకోర్టు మొదలుకుని క్రింది స్థాయి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల వరకు భద్రత పట్ల ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తిరుపతి, రాజమండ్రి విజయవాడ మూడు జోన్లలో కలిసి 3000 మంది ప్రత్యేక ధళం బలగాలున్నాయి. ఈ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వీరు ప్రతి భలగం ధళం ఉన్న చోట కేకును కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ సంభరాలు జరుపుకున్నారు. మంగంపేట ఎపీయండీసీలో కూడా ప్రత్యేక రక్షణ దళం ఎస్ఐ సివా ఆధ్వర్యంలో 43 మంది రక్షణ దళం సభ్యులు కేక్ కట్ చేసి ప్రారంభ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ భలాల గురించి ఎస్ఐ క్రింది స్థాయి పోలీసులకు వివరించారు. కార్యక్రమంలో ఏయస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

భారీవర్షంతో దెబ్బతిన్న టమోటా తోటలు

టమోటా పంటదెబ్బతిన్న దృశ్యం

ములకలచెరువు, అక్టోబర్ 23 ప్రభాతవార్త :

గతవారం రోజులగా మండలంలో కురుస్తున్న తుఫాన్ వర్షాలకు టమోటా తోటలతో పాటు పాలు పంటలు దెబ్బతిన్నాయి. అదేవిధంగా రెండురోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి పంటలు తెగుళ్ళుబారిన పడడంతో పాటు టమోటాలు నేలరాలాయి. ఈ వర్షంతో ఉపాధి కుంటల్లోకి నీరు చేరాయి. దీంతో పండు సాగుచేసిన రైతన్నలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టమోటా ధరలుకూడా గత వారం రోజులుగా నిలకడగా పలుకుతున్నాయి. టమోటా మార్కెట్‌కు కాయలు అధికంగా వస్తుండడంతో ధరలు రూ.1000లు నుంచి 1500ల వరకు పలుకుతున్నాయి. ధరలు పలుకుతుండడంతో ప్రస్తుతం కోత దశలనో ఉన్న టమోటా పంటలు దెబ్బతింటుడడంతో రైతన్నలు నష్టాలు చూడాల్సిన పరిస్తితి ఎదురవుతోంది. తంబళ్ళపల్లె నియోజకవర్గంలో చాలామంది రైతులు టమోటా పంటపై ఆదారపడి జీవిస్తున్నాయి. ఈ తుఫాన్‌దాటికి టమోటా రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చింది.

అన్నా క్యాంటీన్ భవన నిర్మాణం పనులు వేగవంతం

-ఎన్డీఏ ప్రభుత్వంలో పేదోడికి మళ్లీ పట్టెడన్నం

మైదుకూరు,అక్టోబర్ 23,ప్రభాతవార్త:

మైదుకూరు మున్సిపాలిటీ లోని ప్రొద్దుటూరు రోడ్డు నందు అన్న క్యాంటీన్ భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి.వీలైనంత త్వరగా ప్రారంభించే ఆలోచనతో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ ఆధ్వర్యంలో చక చకా పనులు చేస్తున్నారు.2014-2019 మధ్య తెదేపా ప్రభుత్వ హయాంలో నిర్మించదలచిన అన్న క్యాంటీన్ భవనం ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం రావడంతో పనులు ఆగిపోయాయి.అధికారంలోకి వచ్చాక తిరిగి అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకువస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుంది.పేదోడికి మళ్ళీ పట్టెడన్నం అందించడానికి మైదుకూరు పట్టణంలో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నారు. ఆకలితో ఉన్న పేద ప్రజలకు అన్నా క్యాంటీన్ ద్వారా ఎన్డీఏ ప్రభుత్వంలో పేదోడికి ఆకలి తీరుస్తుందని స్థానికులు తెలియజేశారు.

కనుల పండుగలా సీతారాముల కళ్యాణోత్సవం

పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మదనపల్లెక్రైం, అక్టోబర్ 23 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయితీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో వెలసిన సీతా రామాంజనేయ స్వామి ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వమించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అర్చకులచే శ్రీసీతారాముల కళ్యాణోత్సవం కనుల పండుగలా జరిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ నందు జాబ్‌మేళా

రాయచోటి, అక్టోబరు 23, ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్, జిల్లా ఉపాధి కార్యాలయం మరియు డీఆర్‌డీఏ సిడప్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్టక్షన్, రాజంపేట నందు మినీ జాబ్ మేళా కార్యక్రమం జరుగుతుందని అన్నమయ్య జిల్లా ఉపాధి అధికారి సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు 8897776368 నెంబరుకు సంప్రదించాల్సిందిగా కోరారు.

తప్పిపోయి బాలిక ఆచూకీ లభ్యం

రాయచోటి, అక్టోబరు 23, ప్రభాతవార్త:

తప్పిపోయిన షేక్ రోషిని బాలిక ఆచూకీని రాయచోటి పట్టణ పోలీసులు సీఐ చంద్రశేఖర్ మరియు సిబ్బంది ఎట్టకేలకు కనుగొన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ బాలిక కనపడలేదని ఫిర్యాదు ఇచ్చిన గంటల వ్యవధిలోనే తన పాపను తమకు అప్పగించిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ జగన్ పాల్గొన్నారు.

నీళ్ల మల్లేశ్వరస్వామి కోనలో ఘనంగా విగ్రహాలు ప్రతిష్ట

- తరలివచ్చిన భక్తులు - దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆలయ కమిటీ నేతలు

అనంతపురం, అక్టోబర్ 23 ప్రభాతవార్త బ్యూరో

రైల్వే కొండాపురం మండలంలోని నీళ్ల మల్లేశ్వర స్వామి కోనలో బుధవారం భక్తుల ఆనందోత్సవాల మధ్య ఆలయంలో పార్వతీదేవి, శ్రీమహాగణపతి, సుబ్రహ్మణ్యస్వామి తదితర విగ్రహాల ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. కొత్తగా ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించేందుకు పెద్ద క్రేన్‌ను వాడాల్సి వచ్చింది. కడప, అనంతపురం జిల్లాల్లోని వివిధ ప్రాంతాలను భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నీళ్ల మ ల్లేశ్వరస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి, ఇతర కమిటీ సభ్యులు దగ్గరుండి ఏర్పాటు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్‌రెడ్డి, నీళ్ల మల్లేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిలో కీలకంగా పని చేస్తున్న ఇతర ముఖ్యులు రామలింగారెడ్డి, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, ఆర్.పెద్ద ఆర్యుల రెడ్డి తదితర పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యంగా కడప, అనంతపురం జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఉన్న రాచమల్లు, గజ్జల వంశీయులకు నీళ్ల మల్లేశ్వరస్వామి ఇ ంటి దేవుడు కావడంతో ఆయా వంశాలకు చెందిన వివిధ గ్రామాల ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరై విగ్రహాల ప్రతిష్ట ఇతర పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ నెల 21వ తేది నుంచి 23వ తేది వరకు నీళ్లమల్లేశ్వర స్వామి కోనలో వేద పండితులతో పూజలు, వేద పారాయణం, తదితర పూజా కార్యక్రమాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులకు భోజన సదుపాయాన్ని ఆలయ కమిటీ ముఖ్యులు కల్పించడం విశేషం.

పార్వతీదేవి, శ్రీమహాగణపతి, సుబ్రహ్మణ్యస్వామి తదితర విగ్రహాల ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యాలు

నిబంధనలు పాటించని ప్రైవేటు వాహణాలకు 7.73లక్షలు జరిమానా

రాజంపేట అర్బన్, అక్టోబర్ 23, ప్రభాతవార్త:

రాజంపేట రవాణా శాఖ అధికారులు, ఆర్టీసి కార్యాలయ సిబ్బంది కలిసి బుధవారం సంయుక్త దాడులు నిర్వహించారు. వాహణ పేపర్లు లేనటువంటి వాహణములు తనిఖీ చేసి ఆరంజ్ బస్‌కి, ఇతర వాహణములకు కలిపి 7,73,000 రూపాయలను పెనాల్టీ విధించారు. ఈ దాడులలో రాజంపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.వినోద్‌కుమార్, కార్యాలయ సిబ్బంది, రాజంపేట ఆర్‌టిసి డిపో మేనేజర్ రమణయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్దిదారునికి అందించిన ఎమ్మెల్యే వరద

ప్రొద్దుటూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త:

సీఎం సహాయనిధి పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక బాలాజి నగర్ వాసి రవీంద్రా రెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా, స్థానిక నాయకుని ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రవీంద్రా రెడ్డికి 1,08,000 రూపాయల చెక్కును అందించారు. ఈ సంధర్భంగా రవీంద్రా రెడ్డి తనకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ

ప్రొద్దుటూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త:

దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన రూరల్ ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ విజ్ఞప్తి చేశారు. ఈ సంధర్భంగా బుధవారం ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ ఆందోళన చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని అమృతనగర్‌లో మదూరు రోడ్డులో ఫ్లాట్ నెంబర్ 783 ఇంటి నివేశ స్థలం రామేశ్వరంకు చెందిన శంకర్ రెడ్డి బంధువులది అని పెట్లు సుబ్బయ్య ద్వారా నేను గత ఏప్రిల్ 24వ తేదిన లక్ష రూపాయలు తీసుకొని తనకు విక్రయించాడన్నారు. ఆ స్థలంలో మూడు లక్షలు ఖర్చు చేసి బేస్ మట్టం వరకు నిర్మించామని తెలిపారు. ఇటివల బొల్లవరంకు చెందిన లక్ష్మి అనే మహిళ ఆ ఇంటి వద్దకు వచ్చి ఆ స్థలం నాదని నానా గొడవ చేసిందన్నారు. నేను కొనుగోలు చేసి పునాది వరకు నిర్మించిన స్థలం ఇప్పుడు వచ్చి నాది అనడంతో స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లగా రూరల్ ఎస్ఐ దళితులమని చిన్న చూపు చూడటమే కాకుండా తన పట్ల వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని మరియు హోంమంత్రి, రాష్ట్ర డిజిపికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు నారాయణ స్వామి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి, కొండయ్య, మురళీ, లక్ష్మి పాల్గొన్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించండి-ఆర్డీఓ

ముద్దనూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త:

ముద్దనూరు మండల తహసీల్దార్ కార్యలయాన్ని జమ్మలమడుగు ఆర్డీఓ ఆది మూలం సాయి శ్రీ బుధవారం నాడు తనిఖీ నిర్వహించారు. పలు రకాల రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి వచ్చే ఫిర్యాదులను నిర్ణయిత గడువులోపల పరిష్కరించాలని తాసిల్దార్ వరద కిశోర్ రెడ్డికి, సిబ్బందికి సూచించారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ మరియు ఓల్డ్ మరణ ధృవీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి తమకు ఫార్వర్డ్ చేయాలని మరణ ధృవీకరణ పత్రాలలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వన్ బి, అడంగల్ రికార్డు గదిని పరిశీలించి జాగ్రత్తపరచమని తెలిపారు. రైతుల భూ సమస్యలపైన బాధితుల నుంచి ఫిర్యాదులు అందిన వెంటనే ఉన్నతాధికారులకు తెలియపరచి సమస్యలను పరిష్కరించేవిధంగా పనిచేయాలని కార్యాలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ రాచకుంట నవ్య జ్యోత్, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న కృషి విజ్ఞాణకేంద్ర శాస్తవేత్త శిల్పకళ, మండల ఏఓ నాగార్జున

ఖాజీపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త:

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు ఖాజీపేల-2 సచివాలయ పరిధిలోని సుంకేసుల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో కృషి విజ్ఞాణ కేంద్ర సస్యరక్షణ శాస్రవేత్త శిల్పకళ మరియు ఖాజీపేట మండల వ్యవసాయ అధికారిణి నాగార్జన లు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఈ మధ్య కాలంలో వర్షాణికి దెబ్బతిన్న పత్తి, మినుము పంటలని పరిశీలించారు. సుంకేసుల గ్రామంలోని ఇతర మినుము మరియు పత్తి పంట పొలాలను సందర్శించడం జరిగింది. తదనంతరం రైతులతో మాట్లాడుతూ మినుము పంటలో ఇనుము లోప నివారణకి అన్నభేది 5కేజీల చొప్పున ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని కృషి విజ్ఞాణ కేంద్రం సస్యరక్షణ శాస్రవేత్త శిల్పకళ రైతులకు సూచించారు. అలాగే నమోదేది డ్రోన్ ప్రభుత్వ పథకంలో భాగంగా చమళ్లపల్లె మరియు సుంకేసుల గ్రామాల్లో డ్రోన్ ద్వారా పిచికారి ప్రత్యక్ష ప్రదర్శణ నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా మండల వ్యవసాయ అధికారిణి నాగార్జన మాట్లాడుతూ వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకునేందుకు వ్యవసాయంలో సాంప్రదాయ పద్ధతులని కొనసాగిస్తూ పెరుగుతున్న నాగరికత, టెక్నాలజీలని వ్యవసాయ రంగానికి జోడించాలని సూచించారు. తదనంతరం ఖాజీపేట 1 సచివాలయ పరిధిలో మండల ఏఓ నాగార్జన ఆర్‌టీఐ యాక్ట్‌పై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో కృషి విజ్ఞాణ కేంద్రం సస్యరక్షణ శాస్రవేత్త శిల్పకళ, మండల వ్యవసాయ అధికారిణి నాగార్జన, గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రసన్న, ప్రశాంత్, జడ్పీఎన్ఎఫ్ సిబ్బంది శివాంజనమ్మ, అరుణ మరియు సుంకేసుల, చెముళ్లపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

పరిశోధనలపై దృష్టి సారించాలి

కడప,అక్టోబర్ 23,ప్రభాతవవార్త :

విధ్యార్థులు చదువుతో పాటు పరిశోధనలపై దృష్టి సారించాలని కడప ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రధాన ఆచార్యులు డాక్టర్ జి రవీంద్రనాథ్ అన్నారు. బుధవారం విధ్యార్థులు, అధ్యాపకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విదర్భ మహావిధ్యాలయచ బుల్డన్ మరియు గ్లోబల్ పౌండేషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన వన్‌డే మల్టిడిసిప్లైనరీ ఇంటర్నేషనల్ ఈ కాన్ఫరెన్స్ ఆన్ సైన్సెస్, సోషల్ సైన్స్ ఆర్ట్స్, బిజినెస్ ఎడ్యుకేషన్స్ ఏ గ్లోబల్ పర్స్పెక్టివ్ -2024 అంతర్జాతీయ సదస్సులో ఆరోగ్యకర జీవితాలు, ఆరోగ్యకర సమాజాలు : వ్యాధుల నియంత్రణ మరియు వాటిని అరికట్టే విధానం అనే అంశంపైన డాక్టర్ వై సావిత్రి పర్యవేక్షణలో పత్ర సమర్పణ చేసినందుకు మొదటి సంవత్సరం జంతుశాస్త్రం హానర్స్ చదువుతున్న కే.సాయిలీల మనిహంత్ ప్రసెంటేషన్ విభాగంలో మొదటి భహుమతి అందుకోవడం చాలా సంతోషాన్నిచ్చిందన్నారు. విధ్యార్థులు ముఖ్యంగా చదువుతో పాటు పరిశోధనలపై కూడా దృష్టి సారించాలన్నారు. ఈ విభాగంలో మొదటి బహుమతి సాధించినందుకు జంతుశాస్త్ర విభాగాధిపతి డా.పి.రవిశేఖర్ డా.నాగేంద్ర, మహేష్, మరియు అపర్ణ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిహంత్ మాట్లాడుతూ పరిశోదనా పత్రం ప్రిపేరు చేయడంలో తనకు ఎంతగానో సహాయ పడిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.యం.రమేష్, అకడమిక్ కోఆర్డినేటర్ డా. వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

కన్నుల పండువగా పట్టాబిరాముని కళ్యాణం

గోపవరం, అక్టోబర్ 23 (ప్రభాతవార్త):

మండలంలోని చెన్నవరం గ్రామంలో బుధవారం పట్టాబిరామస్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయంలో స్వామివారిని ప్రతిష్టించి 41రోజులు అయిన సందర్భంగా మండల పూజ కార్యక్రమంతో పాటు స్వామివారి కళ్యాణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కళ్యాణ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం వేద పండితులు తంగి సత్యనారాయణశర్మ,వల్లెలవారిపల్లె లక్ష్మినరసింహా స్వామి ఆలయ పూజారి పెంచలయ్య, వీరేశాచార్యులు మాట్లాడుతూ పూర్వం రోజులలో ఇక్కడస్వామివారి పటం ఒకటి ఉండేదని ఈ పటాన్ని చూసి మనసులో చేసుకున్న సంకల్పాలు నెరవేరేవని తెలిపారు.అనంతరం ఉమ్మడి నాగేంద్రరెడ్డి, సతీమణి విజయశాంతిల ఆధ్వర్యంలో కళ్యాణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

హైందవ దేవాలయంలోని ఉద్యోగి మతం మారిన కారణంగా చేసిన బర్తరఫ్ సబబే

(ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు స్పష్టీకరణ)

బద్వేలు లీగల్, అక్టోబరు 23 ప్రభాతవార్త :

శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో ఉద్యోగ రీత్యా పని చేస్తూ తన హిందూ మతాన్ని త్యజించి క్రిష్టియన్ మతం లోనికి మారిన ఉద్యోగిని బర్తరఫ్ చేస్తూ శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవస్థానం తీసుకున్న చర్యను ఆంధ్రప్రదేశ్ అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్-16(5) తో పాటు ఆంధ్రప్రదేశ్ ఛారిటబుల్ హిందూ రెలీజియస్ ఇన్‌స్టిట్యూషన్స్, ఎండోమెంట్స్ ఆఫీస్ హోల్డర్స్, సర్వెంట్ సర్వీస్ రూల్స్-2000 (ఏ.పి. రూల్స్-2000)కు అనుగుణంగానే దేవస్థానం చర్య ఉందని వ్యాఖ్యానిస్తూ తీర్పును స్పష్టం చేసింది (పి.సుదర్శన్ బాబు ఎదిరి గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డబ్ల్యుపి నెం.26353/2012).

రాజంపేటలో రద్దీ - రాకపోకలకు ఇబ్బందీ....

రాజంపేట,అక్టోబర్ 23,ప్రభాతవవార్త :

రాజంపేట పట్టణంలో రోజు రోజుకు జనాల రద్దీ ప్రజలకు ఇబ్బందిగా మారుతుంది. ముందే ఇరుకైన రోడ్డులు, దీనికి తోడు రోడ్డు పైకే వివిధ రకాల విక్రయాల షాపులు పిలుస్తున్నాయి. అదే మార్గం గుండానే ప్రజలు, వాహనాలు, తిరుగుతుండడంతో మార్కెట్ కూడలి వద్ద బస్టాండుకు సమీనంలో కడప రోడ్డు వద్ద జనాలు అధికమై రద్దీ ఎక్కువవైంది. దీంతో ఉదయాన్నే ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పని చేసే ఉద్యోగులు విధులకు వెళ్లాలంటే అత్యంత ఆలస్యం అవుతుంది. దీంతో అనేక మంది ఉద్యోగులు సమయానికి కార్యాలయానికి వెళ్లలేక ప్రభుత్వం విధించిన టైంకు ఫింగర్ పెట్టలేక ఆప్‌సెంట్లు వేయించుకొని సెలవు పెట్టుకోవాల్సిన పరిస్థితి. ముందే పట్టణంలో సింగిల్ రోడ్డు, దానిపైకే అక్రమంగా పంచాయితీకి పన్నులు చెల్లించని అంగళ్లు, ఉంటే అదేరోడ్డు ప్రక్కనే దేవాళయాలు కూడా ఉండడంతో జనాలు అత్యంత రద్దీగా రోడ్డుపై వేళ్లాల్సిన పరిస్థితి. ఉదయం సమయముల్లో పోలీసులు కూడా ట్రాఫిక్‌ను రోదించేందుకు కాస్తా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో రోడ్లు జనాలతో రద్దీగా ఏర్పడి ప్రజలకు బాగా ఇబ్బందిని కల్గిస్తుంది. వీటిపట్ల ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకొని ట్రాఫిక్‌ను నివారించాలని కూడా పట్టణ ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు కోరుతున్నారు.

ఏపీఐఐసీ భూములను స్వాధీనం చేసుకోవాలి

రాజంపేట,అక్టోబర్ 23,ప్రభాతవవార్త :

రాజంపేట మండలం బోయనపల్లి, తాళ్లపాక, మన్నూరు, పంచాయితీల పరిధిల్లో కొందరు నాయకుల చేతుల్లో అక్రమంగా రిజిష్టర్ కాబడిన ఏపీఐఐసి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని టియంయస్‌యప్ నాయకులు బుధవారం జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్‌కు వినతి పత్రం అందజేశారు. బుధవారం రాజంపేటకు వచ్చిన కలెక్టర్‌కు వీరు వినతి పత్రాన్ని అందజేసి వివరించారు. రాజంపేటలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉందని, వాటిని అధికమించాలంటే ఆక్రమణలో ఉన్న అక్రమంగా రిజిష్టర్ అయిన ఏపీఐఐసి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పరిశ్రమల ఏర్పాటు కోసం పారిశ్రామిక వేత్తలకు అప్పగిస్తే నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రతిరోజు ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ ఎంతగానో శ్రమిస్తున్నారన్నారు. అయితే కొందరు వైకాపా నాయకులు ఈ భూములను ఆక్రమించుకొని భవనాలు కట్టుకొని విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారన్నారు. ఈ భూములను ఆక్రమించిన యజమానులపై తక్షణం క్రిమినిల్ కేసులు నమోదు చేయాలన్నారు. అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం తాళ్ళపాక చెరువును కబ్జా చేశారన్నారు. ఈ చెరువును ప్రక్షాళన చేసి కబ్జాను తొలగించి వారిపై క్రిమినల్ కేసులు పెట్టానలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి పాండురాజు, తెలుగు యువత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వార్త

రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందలి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

అన్నమయ్య జిల్లా
రామాపురం, పుల్లంపేట, రాయచోటి అర్బన్, రాయచోటి రూరల్, బి.కొత్తకోట, పి.టిఎం., వాయల్పాడు, కలకడ

కడప జిల్లా
మైలవరం, కమలాపురం, మైదుకూరు రూరల్, కలసపాడు, పోరుమామిళ్ల, జమ్మలమడుగు రూరల్

మీ పూర్తి బయోడేటాతో 24వ తేది గురువారం క్రింది చిరునామాలో సంప్రదించగలరు

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086